క్లుప్తంగా

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం



ప్రత్తిపాడు: ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా పోలీసు శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటోందని ప్రత్తిపాడు సీఐ నిసార్ బాషా అన్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలైన వంగిపురం, తిమ్మాపురం, గింజుపల్లివారిపాలెం, పాతమల్లాయపాలెం గ్రామాల్లో సోమవారం సీఐ నిసార్ బాషా, ఎస్ఐ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధుల్లో స్థానిక పోలీసులతో కలిసి సీఏపీఎఫ్, సీఐఎస్ఎఫ్ పోలీసు బలగాలు కవాతు చేశాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గత ఎన్నికల దృష్ట్యా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు, పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

పరీక్ష సామగ్రి పంపిణీ



గుంటూరు రూరల్: అడవితక్కెళ్ళపాడు గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలోని పదో తరగతి విద్యార్థులకు సత్తెనపల్లికి చెందిన హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెల్లో పెన్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ యూకే రాజు, అతని స్నేహితులు పరీక్ష సామగ్రి సోమవారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కేఎల్ యూనివర్సిటీ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూతురమ్య ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమయం, సంపదను ఉపయోగించుకోవాలని అప్పుడే అభివృద్ధి, విజయం ఉంటుందని తెలిపారు. ఆర్ఆర్‌బీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ టి.ఇమ్మానియేలు, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు, విద్య, ప్రిన్సిపల్ కొండారెడ్డి, శ్రీలక్ష్మి, విజయభాస్కర్, ప్రేమ్‌కుమార్, నాగభూషణం విశ్వేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు పొన్నూరు ఉచిత వైద్య శిబిరం

పొన్నూరు: బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇటుకంపాడు రోడ్డు బుర్రయ్య సత్రంలో మంగళవారం జగనన్నామ సంక్షేమ సంగమం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు బజరంగ్ ఫౌండేషన్ సీఈవో, వైఎస్ఆర్ సీపీ పొన్నూరు నియోజకవర్గం సమన్వయకర్త అంబటి మురళీ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో గుండె పదిలం, నేత్ర జ్యోతి, దివ్యాంగ దర్శిని, ఫిజియోథెరపీ సంబంధిత వైద్య సేవలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు శిబిరాన్ని సందర్శించి, ఆరోగ్య పరీక్షలు చేయించుకొని వైద్య సేవలు పొందాలన్నారు.

అభివృద్ధి కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలి

వైఎస్సార్ సీపీ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్



గుంటూరు రూరల్: అభివృద్ధి కొనసాగి, సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే సాధ్యమని ప్రత్తిపాడు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం చౌడవరం చెక్క పరిధిలోని పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకట రమణాదేవితో కలిసి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలసాని మాట్లాడుతూ ఇళ్ల స్థలాలను అక్క చెల్లెమ్మల పేరుతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి, ఇచ్చిన జగనన్నకు అండగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మండలానికొక మోడల్ పోలింగ్ స్టేషన్

- నియోజకవర్గంలో మరో మూడు పోలింగ్ స్టేషన్లు పెంపు
- ఆర్డీవో పి. శ్రీకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో పి. శ్రీకర్

ప్రత్తిపాడు: నియోజకవర్గంలో మండలానికొక మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నాయని ఆర్డీవో పి. శ్రీకర్ తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని గుంటూరు రూరల్ మండలంలో 3, 5, 62 పోలింగ్ కేంద్రాల్లో 1500లకు పైగా ఓట్లు ఉండటంతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓట్లను విభజించి అదనంగా 3–ఏ, 5–ఏ, 62–ఏ నంబర్లతో మరో మూడు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌ల సంఖ్య 288కు చేరనుందని ఆర్డీవో వివరించారు. అదేవిధంగా మరో పదిహేను పోలింగ్ కేంద్రాలకు పేర్లు మార్చడం జరిగిందని చెప్పారు. ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు, గుంటూరు రూరల్ మండలాల్లో మండలానికొకటి చొప్పున ఐదు మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అంతేకాకుండా నియోజకవర్గంలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్న ప్రాంతంలో మహిళా మోడల్ పోలింగ్ స్టేషనును కూడా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు మరొక్కసారి ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలన చేసుకుని, అభ్యంతరాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో కోరారు. నూతన ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. 85 సంవత్సరాలు పైబడిన వారు ఇంటి వద్ద నుంచే తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, అలాంటి వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని శ్రీకర్ చెప్పారు. ఈ సమావేశంలో ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

సమష్టిగా కృషిచేద్దాం.. జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం

- మేదరమెట్లలో జరిగే సిద్ధం సభను విజయవంతం చేద్దాం
- వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్



సిద్ధం సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన సమన్వయకర్త కిరణ్‌కుమార్

గుంటూరు రూరల్: ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా పనిచేద్దామని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని అరండల్ పేట గ్రాండ్ వెంకటేష్ హోటల్‌లో ఏర్పాటు చేసిన గుంటూరు రూరల్ మండలం, అర్బన్ డివిజన్ల వైఎస్సార్ సీపీ శ్రేణుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలు చేశారన్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ, వార్డు స్థాయిలో వలంటీర్ల సహాయంతో ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలకు వివరిస్తూ ఉండాలని తెలిపారు. బూత్ స్థాయిలో ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలను కలిసి ఆయా కుటుంబాలకు జగనన్న చేసిన మేలును వివరించాలని చెప్పారు. ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని జగనన్నకు గిఫ్ట్‌గా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ నెల 10న అద్దంకి నియోజకవర్గం మేదరమెట్ల గ్రామంలో జరగనున్న సిద్ధం సభను జయప్రదం చేయాలని కోరారు. అధిక సంఖ్యలో సభకు హాజరై విజయోత్సాహంలో పాల్గొనాలని తెలిపారు. సిద్ధం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, పలు డివిజన్ల కన్వీనర్లు, సొసైటీ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు, అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం



చేబ్రోలులో సిద్ధం పోస్టర్ల ఆవిష్కరణలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య, సమన్వయకర్త మురళీకృష్ణ



పెదకాకానిలో ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య

ఆత్మీయ సమావేశాల్లో ఎమ్మెల్యే కిలారి, వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అంబటి

చేబ్రోలు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పొన్నూరు ఎమ్మెల్యే, గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల కేంద్రంలోని పరిమి సత్యనారాయణ కల్యాణ మండపంలో సోమవారం వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అఖండ మెజార్టీతో విజయం సాధించటానికి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కోరారు. సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానన్నారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా మేదమెట్లలో జరగనున్న సీఎం వైఎస్ జగన్ సిద్ధం సభ వాల్ పోస్టర్ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆవిష్కరించారు. నియోజకవర్గ పరిశీలకుడు అన్నాబత్తుని సదాశివరావు, సర్పంచ్ అత్తోట వినీతారాణి, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో వైఎస్సార్ సీపీ విజయఢంకా

పెదకాకాని: అసెంబ్లీ ఎన్నికల్లో పొన్నూరు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణను బలపరచి విజయ ఢంకా మోగించాలని స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య అన్నారు. పెదకాకాని గ్రామంలో సోమవారం రాత్రి మండల స్థాయి ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య, పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. సమావేశానికి గోళ్ళ శ్యాంముఖర్జీబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య పాల్గొని, మాట్లాడారు. టీడీపీ ఎమ్మెల్యే 25 ఏళ్లలో చేయని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ఐదేళ్లలో చేసి చూపించామన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సీసీ రోడ్లు, డ్రెయిన్లు, మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఒక్క పెదకాకాని గ్రామంలోనే రూ.10 కోట్లలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి ఎంపీ నిధులతో రోడ్డు విస్తరణ, నిర్మాణం, మంచినీటి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బగా అసత్య ప్రచారాలు చేస్తున్న టీడీపీ మాటలకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి వెంకటరోశయ్యను, తనను మంచి మెజారిటీతో గెలిపించాలన్నారు. బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను వివరించారు. సిద్ధం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరించారు. కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కిలారి, సమన్వయకర్త అంబటిని ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ పరిశీలకుడు గుత్తికొండ అంజిరెడ్డి, ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ళ జ్యోతి, సర్పంచి గోళ్ళ స్వరూపరాణి, ఎంపీటీసీ సభ్యులు షేక్ గుల్జార్, షేక్ షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'అవగాహన' వ్యవస్థాపక దినోత్సవం

లక్ష్మీపురం: బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని పద్మావతి కల్యాణ వేదికపై సోమవారం అవగాహన సంస్థ 33వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్, విద్యావేత్త ఆర్.రాము పాల్గొని, మాట్లాడారు. అవగాహన లాంటి సంస్థలు నేటి పరిస్థితుల్లో చాలా అవసరమని చెప్పారు. కొండా శివరామిరెడ్డిని మాణిక్య వరప్రసాద్, డాక్టర్ శేషయ్యను సత్కరించారు.

సేవా సారథులు వలంటీర్లు

వైఎస్సార్ సీపీ పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

పొన్నూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి చేరువ చేయడంలో వలంటీర్ల పాత్ర ఎంతో కీలకమని వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని సూచించారు. నిరంతరం ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ప్రభుత్వం వలంటీర్లకు అందించిందన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడండి

ప్రత్తిపాడు: చెరువులు నింపుకునేందుకు తాగునీరు వదిలి రెండు రోజులయ్యిందని, మరో మూడు రోజులకన్నా నీరు వచ్చే పరిస్థితి లేదని, అదే జరిగితే తాగునీటి కోసం ఇబ్బంది పడాల్సి వస్తుందని ప్రత్తిపాడు ఉప సర్పంచ్ బాపతు వెంకటేశ్వరరెడ్డి తహసీల్దారు స్పష్టం చేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో గ్రామస్తులు తమ సమస్యను ఏకరువు పెట్టారు. ప్రభుత్వం చెరువులు నింపుకునేందుకు తాగు నీటిని విడుదల చేసినప్పటికీ, కేవలం ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రత్తిపాడుకు నీళ్లు వచ్చే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. ఆయా శాఖల అధికారులకు చెబుదామంటే వాళ్లు కంటికి కనిపించే పరిస్థితి కూడా ఉండటం లేదని, కనీసం స్పందనలో అయినా ఉంటారేమో చెబుదామని వస్తే ఇక్కడా లేరని వాపోయారు. మరో రెండు రోజులు చూస్తామని నీళ్లు ఇవ్వకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దారు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని, చెరువులకు నీరు వచ్చేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

అలరించిన భక్తిగాన లహరి

పాత గుంటూరు: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై సోమవారం జమిలి వెంకట వరద రాజులు, కోటిరత్నావతి సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మడి అంజనీదేవి బృందం భక్తిమాల గీతాలాపన ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగీత విద్వాంసులు ఇమ్మడి అంజనీదేవి, కోట లక్ష్మీదేవి, డాక్టర్ కుసుమ, యశోద, యోగేశ్వరి, భారతి, విశ్వపావని, రమామహేశ్వరి, బ్రహ్మేశ్వరి తమ గాత్రధారణలో పలు వాగ్గేయకార కీర్తనల్ని శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై శాయి, తబలాపై బాలాజీ వాయిద్య సహకారం అందించారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అండగా నిలవండి



స్థానిక వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం విజయవంతమైంది. పార్టీశ్రేణులను పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణకు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య పరిచయం చేశారు. ఇద్దరినీ గజమాలతో కార్యకర్తలు సన్మానించారు. అంబటికి ఎన్నికల్లో అండగా నిలిచి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య కోరారు. –పొన్నూరు

రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



వడ్లమూడి ఆర్బీకేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

చేబ్రోలు: రైతాంగ సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన పెను మార్పులు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండలంలోని వడ్లమూడి గ్రామంలో సుమారు రూ.23.94 లక్షల వ్యయంతో నిర్మించి రైతు భరోసా కేంద్రం–2ను ఆయన ప్రారంభించారు. గ్రామంలో రూ.6 లక్షల వ్యయంతో నిర్మించిన సైడ్ కాల్వలు, రూ.5లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతు లాభసాటి వ్యవసాయం చేసేందుకు రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాతకు విత్తనం నాటిన దగ్గర నుంచి పంట పండించి గిట్టుబాటు ధర లభించే వరకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోరంపూడి అనితారాణి, ఎంపీపీ కొక్కిలగడ్డ సాహితి, డీసీఎంఎస్ డైరక్టర్ కుర్రా పాములు, సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివరావు, షేక్ పెదమస్తాన్, జానీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేపు చలపతి ఫార్మసీలో జాతీయ స్థాయి సదస్సు



సదస్సు బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ రామారావు

గుంటూరు రూరల్: భారదేశ ఫార్మసీ పితామహుడు ప్రొఫెసర్ మహ దేవలాల్ ష్రాఫ్ జయంతి పురస్కరించుకుని చలపతి ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు ఈ నెల 6న ఫార్మా అన్వేషన్ 2024 జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాదెండ్ల రామారావు తెలిపారు. సోమవారం నగర శివారులోని లాం నందున్న కళాశాలలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫార్మా అన్వేషన్ కార్యక్రమంలో వివిధ పారిశ్రామిక వేత్తలు, ఫార్మా నిపుణులు పాల్గొంటున్నారన్నారు. చెన్నైకి చెందిన సీఎల్ బైడ్‌మేత్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ గురుప్రసాద్ మెహతా మాట్లాడుతూ భారతదేశంలో ఫార్మా విద్య, వృత్తి స్థితిని పెంచటం, నియంత్రించటం, ఏకరూప విద్య, శిక్షణ, ఉపాధి యోగ్యత, ఆరోగ్య సవాళ్లు, అభివృద్ధి, పరిశోధన, విద్యార్థుల నైపుణ్యాలు, జాతీయ విద్యా విధానం ప్రకారం ప్రస్తుత పాఠ్యాంశాల పునర్ నిర్మాణం తదితర అంశాలకు ఇది మంచి వేదిక కానుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ కెనడీ

లింగంగుంటపాలెం(కాకుమాను): విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈఓ కె.ఎఫ్.కెనడీ అన్నారు. మండలంలోని లింగంగుంటపాలెం ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం ఆయన వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యలో రాణించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆదేశించారు. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థుల హాజరు శాతం అధికంగా ఉండే విధంగా ఉపాధ్యాయులు తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల హాజరు, పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రశాంతి, ఉమా మహేశ్వరరావు, నాంచారమ్మ, జ్యోతి కుమారి విద్యార్థులు ఉన్నారు.

ప్రణాళికతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



మాట్లాడుతున్న మేనేజర్ రఘురామ్

గుంటూరు ఎడ్యుకేషన్: మేనేజ్‌మెంట్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ప్రణాళికతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జోసిల్ సంస్థ డెప్యూటీ జనరల్ మేనేజర్ కె.రఘురామ్ పేర్కొన్నారు. అమరావతిరోడ్డులోని హిందూ మేనేజ్‌మెంట్ కళాశాలలో సోమవారం ఎంబీఏ, ఎంబీఏ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల్లో ఎంట్రప్రెన్యూరియల్ స్కిల్స్‌ను వెలికితీసేందుకు సృజన పేరుతో రెండు రోజుల పాటు నిర్వహించనున్న పోటీల ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘురామ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలను అడిగే స్థాయి నుంచి వాటిని కల్పించే స్థాయికి చేరుకోవాలని, ఇందుకు కళాశాలలోనే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్వీ రమణ మాట్లాడుతూ సృజన దిఈడీ ఛాలెంజీ పోటీల్లో భాగంగా ఒక సంస్థను నడిపేందుకు అవసరమైన మార్కెటింగ్, మానవ వనరులు, ఆర్థిక విభాగం వంటి రంగాల్లో విద్యార్థులను బృందాలుగా విభజించనున్నట్లు చెప్పారు. ఒక్కో బృందంలో ఒక టీం లీడర్ నలుగురు సభ్యులుగా ఏర్పాటు చేసి మంగళ, బుధవారాల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమలలో సృజన కన్వీనర్ డి. కల్యాణి, కో–కన్వీనర్ చల్లా వైష్ణవి, కళాశాల పాలకమండలి ఉపాధ్యక్షుడు ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, ఎంబీఏ విభాగాధిపతి వి. చక్రవర్తి, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ కె. లలిత తదితరులు పాల్గొన్నారు.